జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :215 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 15 మే 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489

అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసీమల్లో వర్షాలు

16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం

2లో..



పొదుపు మంత్రంనై కేబినేట్‌లో చర్చ

40 అంశాలకు కేబినేట్ ఆమోదం

- రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులకు ఓకే
- ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి
- ఎపి కేబినేట్‌లో కీలక నిర్ణయాలు

కర్నూలు విమానాశ్రయం పీపీపీ మోడల్‌లో అభివృద్ధి ప్రతిపాదన చర్చకు వచ్చింది. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఎంఎస్ఎంఈలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక ఏర్పాటుపై చర్చించింది. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది.

2లో..

- వారానికి ఓ సారి వెహికిల్ హాలిడే ప్రతిపాదన
- వర్క్‌ఫ్రమ్‌పైనా మావేశంలో సుదీర్ఘ చర్చ
- మంత్రులు సైకిళ్లపై సచివాలాయానికి రావాలసి సూచన
- ప్రజలకు అవహ్నాన కల్పించాలని నిర్ణయం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించినట్లు సమాచారం. సూర్యఘర్, పీఎం కుసుంను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని సూచించారు. అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ మీద రావాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షోభ నిర్వహణ అందరికీ రావాలని సూచించారు. సంక్షోభాన్ని మేనేజ్ చేయడం అందరు తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులకు బాధ్యత ఉంటుందని తెలిపారు. దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంట

మిగతా 2లో

2లో..

గార్బేజీ స్టేషన్‌లో జెసిబి వాహనాలు

కొత్త వాహనాలను ప్రారంభించిన ఎంపి

2లో..

పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

ఉపాధి హామీ ద్వారా 137.97 లక్షల పనిదినాలు

విజయనగరం: జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 137.97 లక్షల పనిదినాలు కల్పించినట్టు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పనిదినాలకు సంబంధించి వేతనాల రూపంలో రూ.310.31 కోట్లు చెల్లింపులు వారి ఖాతాల్లో వేసినట్టు మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జనరేట్ చేసిన మెటీరీయల్ మొత్తం విలువ రూ. 173.60 కోట్లు కాగా.. జనవరి నెల వరకు రూ.71.67 కోట్లు చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా పెండింగ్ ఉన్న రూ. 101.93 కోట్లు త్వరలోనే లబ్దిదారుల ఖాతాలో జమచేస్తామన్నారు.

చివరిగింజ వరకు కొంటాం

- రూతులకు మంత్రి ఉత్తమ్ హామీ
- పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

ఖమ్మం:రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరింస్తోందని పేర్కొన్నారు.

మరోమారు తెరపైకి ఫార్ములా కేసు

కెటిఆర్ తదితరులకు ఎసిబి నోటీసులు

జూలై 31న విచారనకు రావాలని ఆదేశాలు

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు కీలక అధికారులకు ఏసీబీ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. జూలై 31వ తేదీన విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్‌రావుకు సమన్లు జారీ అయ్యాయి. జులై 31న విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది.



2లో..

బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు

బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమ్తితం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు.

ఉదయం

అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీమాల్లో వర్షాలు

16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం

విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు ఈ నెల 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఈనెల 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వివరించింది.

పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

కరీంనగర్: కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి.. నగలు దోపిడీకి పాల్పడింది సుభోద్ సింగ్ గ్యాంగ్ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జరిగాసింగ్ అని చెప్పారు. గురువారం కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌస్ ఆలం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 161.4 తులాల బంగారు ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగతనం చేసిందని వివరించారు. మొత్తం వీటి విలువ రూ. 82 లక్షలు ఉంటుందన్నారు. బిహార్‌కు చెందిన సుభోద్ గ్యాంగ్‌కి.. గోల్డెన్ తీఫ్‌గా పేరుందని గుర్తు చేశారు. పీఎంజే జ్యువెలరీ షాపులో ముందుగా రెక్కీ నిర్వహించి.. అనంతరం ఈ దోపిడీని ఈ గ్యాంగ్ చేసిందన్నారు. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని మెహతాబ్ వద్ద ఈ ముఠా సెల్ ఫోన్, సిమ్స్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఖమ్మం, సిద్దిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో బంగారు షాపులపై ఈ గ్యాంగ్ రెక్కీ నిర్వహించిందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జాగీరా సింగ్ సహా ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. వీరు నకిలీ ఆధార్, నకిలీ బైక్ నెంబర్లు, నకిలీ పేర్లతో తిరుగుతూ ఈ దోపిడీలకు పాల్పడతారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రెండు నెలల ముందు ఈ గ్యాంగ్ తెలంగాణకు వచ్చిందని సీపీ గౌస్ ఆలం వివరించారు. ముగ్గురు నిందితులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు చూపించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్టాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు. పిస్టల్స్‌తో వచ్చిన ఐదుగురు దొంగలు.. సిబ్బందిపై కాల్పులు జరిపి సుమారు కిలోన్నరకుపైగా బంగారం ఎత్తుకెళ్లారు. దొంగలు జరిపిన కాల్పుల్లో షాపు సేల్స్ మేనేజర్ ముస్తాక్ అలీతో పాటు సిబ్బంది కమల్, మధుకర్, సెక్యూరిటీ గార్డు రాజేశ్ తీవ్రంగా గాయపడ్డారు. షాపులోకి ఎంటరైన ఐదు నిమిషాల్లోనే పని ముగించుకున్న దొంగలు.. బయటికి పరుగెత్తి పల్సర్, అపాచీ బైక్‌లపై పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు పది నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎంపీ బండి సంజయ్ ఆఫీస్, జిల్లా జడ్జి ఇంటికి సమీపంలోనే సినీ ఫక్కీలో భారీ చోరీ జరగడంతో తీవ్ర కలకలం రేగింది.

గార్జేజీ స్టేషన్‌లో జెసిబి వాహనాలు

విజయవాడ: విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో 5 జేసీబీ వాహనాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్(వీఎంసీ) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సెంట్రల్ నియోజకవర్గంలో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో జేసీబీ వాహనాల ప్రారంభం ఆనందదాయకమని అన్నారు. గతంలో ఈ ప్రాంత వాసులు అనేక సమస్యలతో ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బోండా ఉమా.. నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కారణం ఎమ్మెల్యే ఉమా అనడంలో అతిశయోక్తి లేదన్నారు. డ్రైనేజ్‌లు, రోడ్లను సుందరీకరణగా తీర్చిదిద్దామన్నారు. గత ప్రభుత్వంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చిన్న పనులు కూడా జరగలేదని విమర్శించారు. గ్రేటర్ విజయవాడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. జేసీబీ యాజమాన్యానికి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్లమెంట్ సభ్యులు నిరంతరం కేంద్రం నుంచి నిధులు తెస్తున్నారని ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. ప్రధాని, సీఎం.. ప్రతినెల స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటూ ప్రత్యేక దృష్టి పెడుతున్నారన్నారు. గతంలో చెత్తా చెదారంగా ఉన్న ఈ ప్రాంతాన్ని టీడీపీ ప్రభుత్వం.. చెత్త నుంచి సంపద సృష్టించే దిశగా మారుస్తోందని అన్నారు. విజయవాడ నగర అభివృద్ధి ఎంపీ కేశినేని శివనాథ్ కృషికి నిదర్శనమన్నారు. రూ.23 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అధికారం అలంకారం కాదని.. ఒక బాధ్యత అని బోండా ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు.

బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ



హైదరాబాద్: బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణనను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరపున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరఫు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా, ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి. బండి సాయి భగీరథ్ ఇంటరిమ్ ప్రొటెక్షన్ (మధ్యంతర రక్షణ)పై విచారణను వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది. బాలికపై లైంగిక దాడి, ఇతర నేరారోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమిత్తం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం విచారణకు పోలీసులు సిద్ధంగా ఉన్నా నిందితుడు మాత్రం హాజరుకాకుండా డుమ్మాకొట్టాడు. పైగా వ్యక్తిగత కారణాలతో తాను ఈ రోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని, పూర్తి ఆధారాలతో ఈ నెల 15న హాజరై పోలీసులకు సహకరిస్తానని, రెండు రోజుల గడువు ఇవ్వాలంటూ పోలీసులకు పంపిన ఈ-మెయిల్‌లో పేర్కొన్నాడు. ఇప్పుడు హైకోర్టు బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా వేయడంతో 15న విచారణకు హాజరవుతాడా లేదా అన్న అనుమానం ఉంది.

పొదుపు మంత్రంనై కేబినేట్‌లో చర్చ

ే సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని తెలిపారు. ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. పొదుపు చర్యలని మనం ఒకేసారి ప్రజలకు చెబితే ఇబ్బంది పడతారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నిదానంగా వెళ్దామని పవన్ కల్యాణ్ సూచించారు. రెండు రోజుల పాటు మనం ప్రజలకు అన్ని పొదుపు చర్యలు వివరిద్దామని సీఎం అన్నారు. అలానే చేద్దామని మిగతా మంత్రులు చెప్పారు. వర్క్ ఫ్రం హోం, కార్ పూలింగ్ పాటించాలని సీఎం సూచించారు. ఆయా శాఖల్లో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కార్యదర్శులు నివేదిక ఇవ్వాలని కోరారు. ఒక కేబినెట్ సబ్‌కమిటీని నియమిస్తే బాగుంటుందని వివరించారు. ముందుగా ప్రజలకు అన్ని విషయాలు విడమర్చి చెబుదామని మంత్రులు ప్రస్తావించారు. ప్రజలకు అవగాహన కలిగించిన తర్వాత మనం ఒక నిర్ణయం తీసుకుందామని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. కాగా, మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సమయానికి రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా సమావేశం ఉందని చెప్పిన రాకపోతే ఎలా అని సీరియస్ అయ్యారు. సీరియస్‌నెస్ లేకపోతే ఎలా అని మందలించారు. ఈ భేటీకి సమయానికి రానివాళ్ల పేర్లు రాసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు ఎయిర్‌పోర్ట్ పీపీపీ మోడ్‌లో అభివృద్ధిపై చర్చించారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఓఎంఎంఇలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మాట్లాడారు. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చారు. పంప్డ్ స్టోరేజీ, బయో గ్యాస్ యూనిట్లకు అనుమతి ఇచ్చారు. శుద్ధ ఇంధనం రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందాన్ని నియమించాలని మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించారు.

జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

బీజింగ్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు.

ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్

హైదరాబాద్: ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు ఈ నెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు విడుదల చేశారు. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈసారి ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు పొందే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీ సీపీగెట్ ద్వారా ఉండదని, వాటిని దోస్త్‌లో చేర్చినట్లు తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేందర్ మాట్లాడుతూ మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆలస్య రుసుం లేకుండా జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 వేల ఆలస్య రుసుంతో 18 వరకు అవకాశం ఉంటుంది. జులై తొలివారంలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతుల ప్రారంభం. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలతో 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం జీవో జారీచేసినా.. ఇంకా ఏ వర్సిటీ ఎన్ని ఖాళీలను భర్తీ చేసుకోవాలన్నది స్పష్టత ఇవ్వలేదని ప్రతాప్‌రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తగినంత మంది ఆచార్యులు లేకపోవడం వల్ల పరిశోధన కొంత తగ్గిందన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నియామకాల్లో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని తెలిపారు.

40 అంశాలకు కేబినేట్ ఆమోదం

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 40కి పైగా అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులతో పాటు ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. శుద్ధ ఇంధన రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా క్యాబినెట్ చర్యలు తీసుకుంది. ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ ప్రణాళిక కు ఆమోదం తెలిపింది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడుల ఆమోదంపై చర్చించింది. కర్నూలు విమానాశ్రయం పీపీపీ మోడల్‌లో అభివృద్ధి ప్రతిపాదన చర్చకు వచ్చింది. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఎంఎస్‌ఎంఈలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక ఏర్పాటుపై చర్చించింది. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఇకపోతే మంత్రివర్గ సమావేశానికి వివిధ శాఖల కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంధన పొదుపుపై మొదటి అజెండాగా చర్చిద్దామని మంగళవారమే సీఎం చెప్పారు. సమావేశంలో అధికారులు లేకపోవడంపై సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను చంద్రబాబు ప్రశ్నించారు. సమాచారం సరిగా ఇవ్వలేదా అని సీఎం ప్రశ్నించగా.. ఇచ్చినట్లు విజయానంద్ సమాధానమిచ్చారు. సమయానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు.

కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖార్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్లు రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్ధనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్ధనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కొనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్దరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

తెలంగాణ అభివృద్ధికి మెగా గ్రోత్ కారిడార్లు కీలకం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

వరంగల్, కరీంనగర్, ఖమ్మంకు ఔటర్ రింగ్ రోడ్లు 25 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, ప్రధాన పట్టణాలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల కోసం మెగా గ్రోత్ కారిడార్లను ఏర్పాటు చేసి ఏకరీతి అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి వరంగల్, కరీంనగర్, ఖమ్మం నగరాల గ్రోత్ కారిడార్లు అత్యంత కీలకమని పేర్కొంటూ, ఆయా నగరాలకు ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

ఎంసీఆర్ హెచ్ఆర్డీలో మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదిత గ్రోత్ కారిడార్ల అభివృద్ధి ప్రణాళికలపై సమగ్ర చర్చ జరిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కనీసం వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు.

మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్ల ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక గ్రోత్ కారిడార్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. అలాగే కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసే కారిడార్ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

నల్గొండ నుంచి యాదగిరిగుట్ట వరకు టెంపుల్ కారిడార్ అభివృద్ధి చేయాలని, ఆదిలాబాద్,నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టులను అనుసంధానిస్తూ ప్రత్యేక టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలని సూచించారు. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అలంపూర్ జోగులాంబ ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

సింగరేణి పరిధిలోని అన్ని మున్సిపాలిటీలను ఒక యూనిట్‌గా అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులను స్థానిక ప్రాంతాల అభివృద్ధికే వినియోగించాలని సూచించారు.

గ్రోత్ కారిడార్లలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు, రింగ్ రోడ్లు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఎస్టీపీలు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలు వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో రాబోయే విమానాశ్రయాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.

వరంగల్ విమానాశ్రయం ఏర్పాటుతో ఆ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని పేర్కొన్న సీఎం, విమానాశ్రయానికి అవసరమైన నీటి వనరుల ప్రణాళికలను కూడా ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు కానుందని వెల్లడించారు.

నగరాల్లో ఖర్చును తగ్గించేందుకు ఈవీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని, ప్రభుత్వ అవసరాల కోసం లీజుకు తీసుకునే వాహనాలు కూడా ఈవీలే ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

ఈ ఆర్థిక తిరోగమనం తాత్కాలికమేనా?

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

నడ్డి మీద తంతే మూతి పళ్ళు రాలాయని తెలుగులో ఓ ముతక సామెత ఉంది. ఆ విధంగానే ప్రపంచీకరణ తర్వాత ప్రపంచంలో ఏ మూల ఏ విపత్తు సంభవించినా దాని ప్రతికూల ఫలితాలు అంతటా ఉంటున్నాయి. ముఖ్యంగా బలమైన ఆర్థిక పునాదులపై నిలబడని భారత్ వంటి వర్ధమాన దేశాలపై ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందో ఉంటుందని సీనియర్ రాజకీయ నేత, ప్రముఖ విశ్లేషకులు, శాసనమండలి సభ్యులు, శ్రీ రామచంద్రయ్య పేర్కొన్నారు. ఆయన దేశ ఆర్థిక పరిస్థితులపై తన విశ్లేషణను విపులంగా వివిధ అంశాలపై విశదీకరించారు. వ్యవసాయం, కుటీర పరిశ్రమలు బలమైన ఆర్థిక పునాదులుగా నిలిచినపుడు ప్రపంచంలో సంభవించిన ఒడిదుడుకులకు మన దేశం పెద్దగా చలించలేదు. కానీ ఇప్పటి పరిస్థితులు వేరు. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్, అమెరికా-ఇరాన్ ల మధ్య జరుగుతున్న యుద్ధం వల్ల యుద్ధంలో నిమగ్నమైన దేశాలలో సాగుతున్న ప్రాణహాని మినహా ఇతరత్రా అనర్థాలు ఆదేశాలకంటే మనదేశంలోనే ఎక్కువగా కనపడటం జీరించుకోలేని ఓ చేదు వాసవం.

ఇప్పటికే దేశంలో ఆర్థిక సంక్షోభ ఛాయలు పలు రంగాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి... మరో రెండు మూడేళ్ళలోనే మూడవ స్థానానికి ఎగబాకనుందని అంచనా వేసిన భారత్, ప్రపంచ ర్యాంకింగ్ లలో తాజాగా ఆరవ స్థానానికి పడిపోయిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ ఎం ఎఫ్) సంస్థ తన 2025 - 26 ఆర్థిక సంవత్సరం నివేదికలో పేర్కొంది. నిజానికి ఇంతకుముందు భారత్ కంటే వెనుకనున్న యు.కె, జపాన్ లు ఆర్థికంగా ముందుకు వెళ్ళలేదు. అవి స్థిరంగానే ఉన్నాయి. భారత్ తనంతట తాను వెనుకబడి పోవడమే చర్చనీయాంశం.ఆశ్చర్యం ఏమంటే, భారత ర్యాంకింగ్ పతనం కావడం వెనుక ఎలాంటి ప్రధానమైన ఆర్థిక కారణాలు లేవట. ఇది ప్రధానంగా గణాంకాల పరమైన అంశాల వల్లనే తగ్గినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు చెప్పినట్లు కొన్ని వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అమెరికన్ డాలర్లలో లెక్కించే భారత జాతీయ స్థూల ఉత్పత్తి (జి డి పి) రూపాయి విలువ క్షీణత వల్ల తగ్గిందని, పరిస్థితులు చక్కబడ్డాక మళ్ళీ సర్దుకుంటుందని, అలాగే దేశీయ చమురు అవసరాల కోసం పెద్ద మొత్తంలో డాలర్ల రూపంలో ముడి చమురు కొనడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందన్న కేంద్ర ప్రభుత్వ వర్గాల వాదనలో పస కనిపించడం లేదు. నిజాలకు మసిపూసి మారేడు కాయ చేసిన చందంగా ప్రజలను తాత్కాలికంగా మభ్య పెట్టడంగా దీనిని భావించాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో సహజ వాయువుకు, ముడి చమురుకు కొరత ఏర్పడింది. వీటి ధరలు పెరిగాయి. వంటగ్యాస్ తగినంత సరఫరా లేక దేశవ్యాప్తంగా అనేక హోటళ్ళు, రెస్టారెంట్లు మూతపడ్డాయి. వాటిపై ఆధారపడిన సిబ్బంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. చాలా హోటళ్ళు తమ మెనూను కుదించేశాయి. ఇక దేశంలో అన్ని రకాల వస్తు సేవలు ప్రియంగా మారాయి. వంటగ్యాస్ ధర పెరుగుదల మాత్రమే కాదు.

విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

రాయచోటి , మే 14: (ఉదయం ప్రతినిధి)

జిల్లాలో విద్యాభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు లక్ష్యంగా పనిచేయాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లోపాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, సమగ్ర శిక్షా , స్కిల్ డెవలప్మెంట్ మరియు అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్రం లో ఈ విద్యా సంవత్సరానికి గాను "బడి పిలుస్తోంది" కార్యక్రమానికి సంబంధించి ప్రస్తుతం విద్యార్థుల నమోదు పరంగా జిల్లా ఆరో స్థానంలో ఉన్నదని ,రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన స్థానాల్లో నిలవడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. రాయచోటి, పీలేరు, మదనపల్లి, వాయల్పాడు, గాలివీడు, పుంగనూరు తదితర ఆరు మండలాల్లో నమోదు ప్రక్రియ చాలా తక్కువగా ఉందని సంబంధిత మండలాల అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.జిల్లాలోని 89 మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 కంటే తక్కువగా ఉన్న నేపథ్యంలో, ఆయా పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు ఇంకా మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పదో తరగతి ఫలితాల విశ్లేషణలో సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు గుర్తించి, వారికి ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించి అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం మొదటి నుంచే సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రాథమిక చదువు, లెక్కల సామర్థ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మార్చిలో నిర్వహించిన ఎండ్‌లైన్ పరీక్షల్లో 898 పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాయని, వచ్చే ఏడాదికి కనీసం 75 శాతం పాఠశాలలు ఈ స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. మన బడి మన భవిషత్తు పనులను ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం మరియు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు నిర్వహించాలని సూచించారు.ఇంటర్మీడియట్ ఫలితాల శాతం పెంచేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు శిక్షణ పొంది ఉద్యోగాలు పొందిన వారి పూర్తి వివరాల నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

బీసీ సంక్షేమ శాఖ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన: వి.హనుమంతరావు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ సలహాదారు గా బాధ్యతలు స్వీకరించిన వి.హనుమంతరావు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు గా నియమితులైన సీనియర్ నాయకులు హనుమంతరావు శుభాకాంక్షలు.

బలహీన వర్గాలకు న్యాయం చేయలని ముందుకు వెళ్తున్న సందర్భంలో వారి బలహీన వర్గాల సంక్షేమం కోసం వారి సలహాలు సూచనలు స్వీకరిస్తాం బలహీన వర్గాల హక్కుల కోసం అందరం కలిసి పని చేస్తాం.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్

మైదుకూరు ఉదయం ప్రతినిధి

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ వ్యక్తిగత, గ్రామీణ మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించిన ఎమ్మెల్యే గారు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ సంబంధిత శాఖ అధికారులకు వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రజల సంక్షేమం మరియు నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఫాతిమా మాత నూతన చర్చి ప్రతిష్ఠోత్సవ మహోత్సవంలో పాల్గొన్న డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు పట్టణంలోని ఫాతిమా నగర్‌లో నూతనంగా నిర్మించిన ఫాతిమా మాత చర్చి ప్రతిష్ఠోత్సవ మహోత్సవ కార్యక్రమంలో కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, చర్చి అభివృద్ధి కోసం కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. కడప ఆర్ సి ఎం చర్చి బిషప్ సగినాల ప్రకాష్ ని సన్మానించడము జరిగింది. ఈ సందర్భంగా బిషప్ సూర్య నారాయణరెడ్డి ని దుస్సాలువతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ చర్చి ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్ ,జి.వి.సుబ్బా రెడ్డి, బద్వేల్ టౌన్ టీడీపీ మాజీ అధ్యక్షులు కొంకుల రాంబాబు , మాచుపల్లి కృష్ణారెడ్డి,బిజీవేముల చంద్రశేఖర్ రెడ్డి,సిమెంట్ సుబ్బారెడ్డి ,గురుప్రసాద్ రెడ్డి ,అరవ సుబ్బారెడ్డి, కోటపాటి పెంచలయ్య స్థానిక ప్రముఖులు, చర్చి నిర్వాహకులు, భక్తులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన ముండ్లపాటి చంద్రశేఖర్

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా ముండ్లపాటి చంద్రశేఖర్ గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా స్థానిక సోషల్ మీడియాలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల మీద వస్తున్న వార్తలకు స్పష్టి పలుకుతూ కళాశాల కరస్పాండెంట్ ఎస్ కే వల్లి గారు నాకు ప్రిన్సిపల్ గా బాధ్యతలు అప్పచెప్పారు కళాశాల కరస్పాండెంట్ ఆదేశాల మేరకు నేను నేటి నుండి కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరిస్తున్నానని నేటి నుండి నేను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశీర్వచనములతో మీడియా మిత్రులు పెద్దల సహాయ సహకారాలతో బ్రహ్మంగారి మఠం మండల వ్యాప్తంగా ఉన్న తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్థులకు అందరికీ విజ్ఞప్తి చేస్తూ మా కళాశాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా నియమ నిబంధనలు పాటిస్తూ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం నా బాధ్యతని అంతేకాకుండా డిగ్రీ కళాశాల ద్వారా ఉద్యోగ ఉపాధి కల్పన కు అవకాశం కలిగేలాగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లతో మా కళాశాలను అనుసంధానం చేసుకొని ఇక్కడ చదివిన విద్యార్థులకు చదువు అయిపోగానే ఉద్యోగం పొందే లాగా కృషి చేస్తానని నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన కళాశాల కరస్పాండెంట్ ఎస్ కే వల్లి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మండల ప్రజల సహాయ సహకారాలతో మీ అందరి సలహాలు తీసుకొని కళాశాల అభివృద్ధికి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలియజేశారు.

28 లక్షల 69000 చెక్కుల పంపిణీ

మైదుకూరు ఉదయం ప్రతినిధి

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు గురువారం మైదుకూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 43 మంది లబ్ధిదారులకు రూ.28,69,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) పథకం ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం తక్షణ సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

బద్వేల్ ఏఎంసీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజలి

బద్వేలు ఉదయం ప్రతినిధి

"దేశంలోని అన్నదాతల సంక్షేమమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ స్పష్టం చేశారు.గురువారం బద్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ ఆమె కీలక ప్రకటనలు చేశారు చారిత్రాత్మక నిర్ణయంలి 2026-27 ఖరీఫ్ సీజన్‌కు 14 పంటల ధరల పెంపులను కేంద్ర కేబినెట్ ఆమోదించడం చారిత్రాత్మకం అని కొనియాడారు. ఆత్మనిర్భర్ కృషి దిశగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కాకుండా, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉంది. 'ఆత్మనిర్భర్ కృషి' దిశగా భారత్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ పెంపు ఎంతో దోహదపడుతుంది" అని సుప్రజ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని రైతులకు ప్రతి దశలోనూ మేలు జరిగేలా నిరంతరం కృషి చేస్తున్నారు. కేంద్రం ధరలు పెంచడం రైతులకు గొప్ప ఊరట. ఇది కూటమి ప్రభుత్వాల రైతు పక్షపాత వైఖరికి నిదర్శనం"లి అని తెలిపారు.

భారీగా పెరిగిన మద్దతు ధరలు - క్వింటాకు: పంట పెంపు కొత్త సాధారణ వరి ?72 పెంపు?2,441
గ్రేడ్-ఏ వరి ?2,46
పొద్దుతిరుగుడు ?622 పెంపు గరిష్ట పెంపు
పత్తి ?557 పెంపు నువ్వులు?500 పెంపు
ఈ నిర్ణయం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

కరీంనగర్ ప్రతినిధి,ఉదయం న్యూస్

కరీంనగర్ లో హోటల్ మహతి కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్య సమావేశం జరిగింది. తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ ను బలోపేతం చేయడం అలాగే రానున్న నెల రోజుల పాటు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పోతన రూప, మండల నాయకులు పాల్గొన్నారు.

సిపిఐ జాతీయ కార్యదర్శి ను కలిసిన మండల సిపిఐ నాయకులు

తుగ్గలి:ఉదయం న్యూస్:

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి అనిల్ రాజా ను సిపిఐ పార్టీ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాబు పీరా,నాగరాజు లు బుధవారం రోజున పత్తికొండలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.సిపిఐ పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లాలని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి అనిల్ రాజా సూచించినట్లు సిపిఐ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి రెజ్లింగ్(కుస్తీ) పోటీలకు - పార్థ సాయినాథ్

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ జనవరి నెలలో జరిగినటువంటి స్థాయి రీజనింగ్ పోటీలలో నంద్యాల జిల్లా నుండి పార్థ సాయినాథ్ అండర్ 15 గ్రిక్ రోమన్ రెజ్లింగ్ (కుస్తీ) సౌత్ జోన్ పోటీలకు ఎంపిక కావడం జరిగినది

ఈ పోటీలు మే 16, 17,18 తేదీలలో పాండిచ్చేరిలో జరిగేటువంటి పోటీలలో పాల్గొంటారని నంద్యాల జిల్లా రెజ్లింగ్ చైర్మన్ ఎన్ సుబ్బారెడ్డి గారు (రాయలసీమ డిఫెన్స్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్) నంద్యాల జిల్లా రీజనింగ్ అసోసియేషన్ సెక్రటరీ రాబర్ట్ క్రీడాకారునికి అభినందనలు తెలిపారు కోచ్ సుబ్బారాయుడు మాట్లాడుతూ సాయినాథ్ రెజిలింగ్ శిక్షణ ఆళ్లగడ్డ రెజ్లింగ్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నట్లు ఆళ్లగడ్డ నుండి గతంలో వివేకానంద జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలలో కూడా పథకం సాధించినట్లుగా కోచ్ సుబ్బరాయుడు తెలిపారు

నంద్యాల జిల్లా కలెక్టర్ ను కలసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి:ఉదయం న్యూస్:

నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా ను ఉమ్మడి జిల్లాల గ్రంథాలయాల సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి పూల మొక్కను ఆయన అందజేశారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో గల గ్రంథాలయాల అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరినట్లు ఆయన తెలియజేశారు.గ్రంథాలయాలకు రావలసిన సేస్సులను అధికారుల ద్వారా సేకరించి గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలియజేశారు. అదేవిధంగా గ్రంథాలయాలలో విధులు నిర్వహించే ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలియజేశారు.అదేవిధంగా నంద్యాల జిల్లా యందు గ్రంథాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే విధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలియజేశారు.గ్రంథాలయాల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఉమ్మడి గ్రంథాలయాల సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర తెలియజేశారు.

బ్రహ్మంగారి ఆలయంలో హుండీ లెక్కింపు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం దేవస్థానం హుండీల ద్వారా ఆదాయం 40 లక్షల 30 వేల 4 68 రూపాయలు నాలుగు గ్రాము బంగారు 100 గ్రాములు వెండి వచ్చినట్లు దేవస్థానం మేనేజర్ ఈశ్వర చారి తెలిపారు. ఈ హుండీలను గురువారం ఆలయ ప్రాంగణంలో భక్తుల మధ్య లెక్కింపు ప్రారంభించారు. గర్భాలయం హుండీలు, పోలేరమ్మ హుండీ లు కలుపుకొని, 45 రోజులలో భక్తులు వేసిన కానుకలను లెక్కించారు.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ప్రాంగణంలో భక్తులు సమర్పించుకున్న కానుకలను రూపంగా హుండీలు లెక్కింపు కార్యక్రమా న్ని ఆలయ మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు ఆధ్వర్యంలో దేవదాయ శాఖ జిల్లాఅసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ సమీక్షంలో ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో భక్తుల మధ్య హుండీలను లెక్కించే కార్యక్రమం చేపట్టారుఈ కార్యక్రమానికి ఏపీ జిపి బ్యాంకు సిబ్బంది చెన్నూరు భక్త బృందం ఆలయం సిబ్బంది పాల్గొన్నారు

శ్రీకాళహస్తిలో ప్రజా గ్రీవెన్స్..

శ్రీకాళహస్తి ఉదయం ప్రతినిధి

ప్రజలకు చేరువగా ఉంటూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా నేడు శ్రీకాళహస్తిలోని క్యాంప్ కార్యాలయంలో 'ప్రజా గ్రీవెన్స్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజలు తమ వ్యక్తిగత మరియు గ్రామ సమస్యలను బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన సుధీర్ రెడ్డి, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పింఛన్లు, తాగునీటి సమస్యలు, భూ వివాదాలు మరియు ఇతర మౌలిక వసతులపై వచ్చిన వినతులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రతి పేదవాడి గొంతుకను వినిపించేలా, వారి కష్టాలను తీర్చేలా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు

తెలంగాణను విద్యారంగంలో దేశంలో నెంబర్-1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.వనపర్తిశ్రీ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.

గురువారం పెబ్బేరు పట్టణంలో మోడల్ అంగన్వాడీ కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, తో పాటు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు హాజరై మోడల్ అంగన్వాడీ కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.పెబ్బేరు మండలంలో ఏబిడి లిక్కర్ ఫ్యాక్టరీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద రూ. 49 లక్షల నిధులతో మండల పరిధిలో 13 అంగన్వాడీ కేంద్రాలను ఆధునికరించి మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దారు.గురువారం ప్రారంభించిన వాటిలో పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి మండల పరిషత్ పాఠశాల ఆవరణలో ఉన్న మోడల్ అంగన్వాడీ కేంద్రం, పెబ్బేరు లోని రెండో వార్డులో అంగన్వాడీ కేంద్రం, చెలిమిల్లలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి.ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని 2వ వార్డులో ఏర్పాటు చేసిన మోడల్ అంగన్వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే మాట్లాడారు దేశంలో తెలంగాణను విద్యారంగంలో నెంబర్-1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార పథకం త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. సన్న బియ్యం, మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంపు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా పెట్టుబడులు పెడుతోందని పేర్కొన్నారు.ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని కోరారు.అలాగే ఏబిడి కంపెనీ వారు సీఎస్ఆర్ నిధుల కింద రెండు శాతం నిధులను, పెబ్బేరు మండలంలో విద్యారంగం మరియు పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.పాఠశాలలకు కాంపౌండ్ వాల్, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే విధంగా వారు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఏ బీడీ లిక్కర్ కంపెనీ ఆధ్వర్యంలో పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల పరిధిలో 13 అంగన్వాడి కేంద్రాలను మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని తెలిపారు.అంగన్వాడి కేంద్రాలను మోడల్ అంగన్వాడీలుగా తీర్చిదిద్దినందుకు ఏబీడీ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సౌకర్యాలను ప్రజలు సంరక్షించుకోవాలని బాగా వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎబిడి లిక్కర్ కంపెనీ డైరెక్టర్ రాజేష్, కంపెనీ ప్రతినిధులు ఉమాశంకర్, వెంకటేశ్వర్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ సుమిత్ర, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో మద్యం దందా

మండలం మొత్తం అక్రమంగా బెల్ట్ షాపులు

పట్టించుకోని కోరుకొండ ఎక్సైజ్ శాఖ అధికారులు

చంద్రబాబు నాయుడు ఆదేశాలు పక్కదారి

సీతానగరం మండలం. ఉదయం న్యూస్

మండలంలో విచ్చలవిడిగా రోజురోజుకి బెల్ట్ షాపులు పుట్టగొడుగుల తయారవుతున్నాయి. వివరాలు ప్రకారం సీతానగరం స్థానిక సెంటర్లో ఉన్న వైన్ షాప్ నుండి విచ్చలవిడిగా మద్యం తరలి వెళ్ళిపోతుంది. ప్రభుత్వ ఆదేశాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు కూడా పక్కదారు పట్టి విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు వైన్ షాపు యాజమాన్యం. గత కొంతకాలంగా బెల్ట్ షాపులకి సరఫరా చేస్తున్న వైన్ షాపులు పైన మాత్రం ఎటువంటి కేసులు నమోదు చేయలేదు కోరుకొండ ఎక్సైజ్ శాఖ అధికారులు. వైన్ షాప్ యాజమాన్యానికి సపోర్టుగా మద్దతు ఇస్తున్నట్లుగా ఎక్సైజ్ శాఖ అధికారులు పనితీరు ఉంది. ఒక వ్యక్తికి మూడు బాటిల్ కన్నా ఎక్కువ ఇవ్వకూడదని జీవో ప్రకారం అమలు చేయవలసిన రూల్స్ సీతానగరంలో పక్కదారి పడుతున్నాయి. ఒక వ్యక్తికి సుమారు 25 నుంచి 30 బాటిల్ ఇస్తున్నారు. ఇంత అక్రమంగా మద్యం తరలిపోతున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం పలు అనుమానాలు దారితీస్తుంది.

నిర్లక్ష్యం ఎందుకు

సీతానగరం వైన్ షాపు నుంచి అక్రమంగా మద్యం తరలిపోతున్న కోరుకొండ ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అనేది పలు విమర్శలు వస్తున్నాయి. అధికారులు నిద్రమత్తు విడిచి ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పరువురు కోరుతున్నారు

సీతానగరంలో 30 బెల్ట్ షాపులు

మండల వ్యాప్తంగా సుమారు 25 నుండి 30 బెల్ట్ షాపులు ఉన్నాయని సమాచారం. ఒక కోటర్ పైన 50 రూపాయల నుండి 80 రూపాయలు అదనంగా తీసుకోవడం జరుగుతుందని మందుబాబులు గగ్గులు పెడుతున్నారు. ఇంత అక్రమంగా మద్యం మాఫియా జరుగుతున్న ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి చర్యలు తీసుకుంటారా నిద్రమత్తు నటిస్తారా అనేది తర్వాత భాగంలో ఉదయం న్యూస్ లో చూద్దాం ??

వనపర్తి చరిత్రను ఎలిగెత్తి చూపే విధంగా జిల్లా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుకుందాం.

ఉదయం న్యూస్ వనపర్తి.

తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటి డిజిటల్ లైబ్రరీని వనపర్తి లోనే ప్రారంభించుకున్నాం.మీూూ మేఘారెడ్డి ఎంతో ఘన కీర్తి కలిగిన వనపర్తి జిల్లా చరిత్రను కళ్లకు కట్టినట్లుగా చూపించేలా జిల్లా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుకుందమని, సాంస్కృతిక పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు రూ. రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు.గురువారం వనపర్తి జిల్లా గ్రంథాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన మొదటి అంతస్తును ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి, తో పాటు ఆయన పాల్గొని మాట్లాడారు.కవులు, కళాకారులు, సప్త సముద్రాలు కలిగియుండి వందల సంవత్సరాల ముందే ఎంతో ఘనకీర్తి గలిగిన వనపర్తి చరిత్రను గ్రంథాలయంలో ప్రస్ఫుటించే విధంగా తీర్చిదిద్దుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నీట్ పరీక్షల రద్దు పై కాంగ్రెస్ పార్టీ నిరసన...

తిరుపతి ఉదయం ప్రతినిధి

తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో తిరుపతి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశమునకు ముఖ్య అతిథులుగా సి డబ్ల్యూ సి మెంబర్ మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు గారు పాల్గొని నీట్ పరీక్షల రద్దు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందని సుమారుగా 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకము గా మారిందని దుయ్యబట్టారు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ఇప్పటివరకు 89 సార్లు ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని ఇందులో 48 సార్లు ప్రశ్న పత్రాలు తిరిగి ముద్రించి పరీక్షలు నిర్వహించారన్నారు గతంలో కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలు ద్వారా ఎంతో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించే వారిని కానీ ఇప్పుడు వాటికి భిన్నంగా ప్రైవేట్ సంస్థల ద్వారా పరీక్షలు నిర్వహించడం వల్లే ఇదంతా జరిగిందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భావి భారతదేశానికి యువకులే వెన్నెముకని అటువంటి యువకులు నేడు విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని కానీ నేటి కేంద్ర ప్రభుత్వం విద్య పట్ల ఉన్నటువంటి నిర్లక్ష్య ధోరణి వల్ల వారి భవిష్యత్తు అంధకారమవుతుందని నీట్ పరీక్షల అవకతవకలకు పాల్పడినటువంటి వ్యక్తులను వెంటనే కనుగొని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎట్టకేలకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన ఆర్ అండ్ బిఅధికారులు

ఉదయం న్యూస్ చిన్న కమ్ములూరు

చిన్న క మ్ములూరు మెట్ట రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బృందంపూర్తి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్ ఎస్ఆర్కె కన్స్ట్రక్షన్స్ వారిని కోరిన సిపిఐ నాయకులు రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసినా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో గత ఏడు సంవత్సరాలుగా చిన్న కంబలూర్ మెట్ట నుంచి వక్కిలేరు వరకు 2.2 కిలోమీటర్లు రోడ్డు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో గత సంవత్సరం సిపిఐ పార్టీ రుద్రవరం మండల సమితి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేసి ఆళ్లగడ్డ లీగల్ సర్వీసెస్ అథారిటీలో సంబంధిత అధికారుల పైన కేసు వేయడం జరిగింది ఆళ్లగడ్డ కోర్టులో హాజరైన ఆర్ అండ్ బి అధికారులు 2026 జనవరి ఆఖరుకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని జడ్జి గారితో చెప్పడం జరిగింది తదుపరి జనవరి దాటి మార్చినెల వస్తున్న రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. మూడుసార్లు టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని ఆర్ అండ్ బి అధికారులు చెప్పడంతో రుద్రవరం వచ్చిన గౌరవ శాసనసభ్యులు అఖిల ప్రియ మేడం గారికి సిపిఐ పార్టీ తరఫున అర్జీ ఇవ్వడం జరిగింది

నూతనంగా ప్రారంభించిన గుంతకల్--మార్కాపురం రైళ్లను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలి

ఎంపీ నాగరాజు కు,ఎమ్మెల్యే కేఈ శాంబాబు కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి.

తుగ్గలి:ఉదయం న్యూస్:

ఈనెల 12వ తేదీన నూతనంగా ప్రారంభించిన గుంతకల్ -- మార్కాపురం (57407), మార్కాపురం--గుంతకల్ (57408) రైళ్లను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలని కర్నూలు జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజుకు,పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శాంబాబుకు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి గురువారం రోజున వారి స్వగృహాలకు వెళ్లి వారిని ఘనంగా సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు.సుదూర ప్రాంతాల ప్రజలు తుగ్గలి రైల్వే స్టేషన్ నందు రైల్వే సేవలను ఎంతో వినియోగించు కుంటున్నారని,ఆస్పత్రులకు వెళ్లేవారు రైల్వే సేవలను చక్కగా వినియోగించుకుంటున్నారని ఆయన తెలియజేశారు.తుగ్గలి రైల్వే స్టేషన్ నుండి టికెట్ల రూపంలో రైల్వేకు మంచి ఆదాయం కూడా వస్తుందని ఆయన తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎంపీ,ఎమ్మెల్యే లు తుగ్గలి నందు రైలు ఆగేలా తగిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సంబంధిత రైల్వే అధికారులతో ఫోన్ నందు మాట్లాడి తుగ్గలి నందు ఆ రైళ్లను ఆపాలని రైల్వే అధికారులకు సూచించినట్లు బిజెపి నాయకులకు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.అదేవిధంగా పత్తికొండ, మద్దికేర,తుగ్గలి మండలాల రైతులు,ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని రిజర్వాయర్ నిర్మాణం కొరకు ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ రిజర్వాయర్ అంశాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లి మూడు మండలాల ప్రజల నీటి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీ,ఎమ్మెల్యేలను కోరినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా శుక్రవారం రోజున గుంతకల్ మార్కాపురం రైలు నిలుపుదల విషయంపై గుంతకల్ డిఆర్ఎం ను కలసి మర్యాదపూర్వకంగా కలిసి తుగ్గలి గ్రామ ప్రజల తరఫున గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేయునట్లు బిజెపి నాయకులు నవీన్ రెడ్డి తెలియజేశారు.

జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో ప్రజల భద్రతకు మైదుకూరు పోలీసుల భరోసా

మైదుకూరు ఉదయం ప్రతినిధి

కడప జిల్లా ఎస్పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ గారి ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ శ్రీ జి రాజేంద్రప్రసాద్ గారి పర్యవేక్షణలో లి పట్టణ సీఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో మొబైల్ నెంబర్లు ఉన్న గోడ పత్రికలను విడుదల చేశారు. మైదుకూరు పట్టణం సీసీ కెమెరాల నిఘాలో ఉన్నది మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కాంటాక్ట్ కావలసిన మొబైల్ నంబర్లులి తెలిపే గోడ పత్రికలను పట్టణంలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో అతికించడం అయినది. దొంగతనాలు, ఇతర నేరాల నివారించడం లో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమంలో మైదుకూరు పట్టణం ఎస్సైలు చిరంజీవి మరియు వెంకట రమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్

జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.
ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్ సీఐ, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ డబ్ల్యూసీ,నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డీ ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల ఆధ్వర్యంలో పంట ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. స్థలాలు గుర్తించాలని, నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నరసింహ, నాబార్డ్ డీడీఎం దిలీప్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు,ఎస్ డబ్ల్యూసీ,ఎఫ్ సీ ఐ అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అఖిలప్రియ

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయానికి మరింత భరోసా కల్పించే దిశగా ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించడం జరిగింది.రైతులు పండించిన జొన్నలకు సరైన గిట్టుబాటు ధర లభించేలా, మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా నేరుగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోళ్లు చేపట్టే విధంగా ఈ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా ప్రారంభించినడం జరిగింది.ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతు కష్టానికి తగిన గౌరవం దక్కేలా ప్రతి అడుగులోనూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

20న రాష్ట్ర స్థాయి క్రీడా అకాడమీ ఎంపికలు

ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు :

రాష్ట్ర క్రీడా ప్రాధికర సంస్థ ఆదేశాల మరియు అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర స్థాయి క్రీడా అకాడమీల పునస్థాపన ూూూ ద్వారా అండర్-15 నుండి అండర్-19 వయో విభాగాల్లో (01.01.2008 నుండి 01.01.2011 మధ్య జనించిన వారు) ఎంపికలు నిరహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ఈ అకాడమీలు ఉనత ప్రమాణాలతో డే- బోర్డింగ్ శిక్షణ క్రీడాకారులకు కోచింగ్, వసతి, భోజనం మరియు ఆధునిక శిక్షణ సదుపాయాలు కల్పించబడును.రాష్ట్ర స్థాయి ఎంపికలు:తేది: మే 20 నుండి 24 తేది వరకు తిరుపతి లో నిర్వహించు క్రీడాంశాలు 1.జూడో 2. బాడింటన్ 3.బాక్సింగ్ 4. వెయిట్ లిఫ్టింగ్ 5. రైఫిల్ షూటింగ్ 6. లాన్ టెన్నెస్‌తేది :ఏప్రిల్ 25 నుండి 28 తేది వరకు కాకినాడ లో నిర్వహించు క్రీడాంశాలు 1. వెయిట్ లిఫ్టింగ్ 2. జిమ్నాస్టిక్స్ 3. హాకీ 4. ఖో-ఖోతేది: మే 29 నుండి 31 తేది వరకు విశాఖపటం లో నిర్వహించు క్రీడాంశాలు 1. అథ్లెటిక్స్ 2. సైక్లింగ్ 3. వాటర్ స్పోర్ట్స్ఈ క్రీడా విభాగాల్లో ఎంపికలు, శిక్షణ శిబిరాలు మరియు పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు 1. జనన ధృవీకరణ పత్రం, 2. ఆధార్ కార్డు, 3. చదువుతున్న పాఠశాల/కాలేజీ నుండి సర్టిఫికెట్, 4.క్రీడా ప్రతిభ సర్టిఫికెట్లు (జిల్లా/రాష్ట్ర స్థాయి), 5.మెడికల్ ఫిటెస్ట్ సర్టిఫికెట్ 6.పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (10) తప్పనిసరిగా తీసుకురావాలి. ఎంపిక సమయంలో క్రీడాకారులు కిట్టు తో హాజరుకావలసి ఉంటుంది.జిల్లాలోని పాఠశాలలు మరియు క్రీడా కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించి యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం లక్షంగా ఉంది. ఎంపికైన క్రీడాకారులకు ఉన్నత స్థాయి శిక్షణ ఇవ్వడం ద్వారా రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రీడాకారులు తీర్చిదిద్దుతున్నారు. జిల్లా క్రీడా అభివృద్ధి కోసం ప్రభుత్వ అవసరమైన మౌలిక వసతులను కలించేందుకు కృషి చేస్తోంది.ఆశక్తి గల క్రీడా కారులు ఎవఎ: ్ట్రజూం://ంజూశీతీం.ఖజూ.స్ర్రశీజ.అఅ నమోదు చేసుకొని పై షెడ్యూలు ప్రకారం పోటీలలో పాల్గొనగలరు. మరిన్నివివరాల కోసం మొబైల్ నెం నెం.6303193400, 9000274225. ను సంప్రదించగలరు. అని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎ.జగనోహనరావు తెలియజేశారు.

రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి, ఉదయం న్యూస్

రూ. 22 వేల కోట్లతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఈ యాసంగిలో కొనుగోలు చేయబోతున్నాం.
ఖమ్మం జిల్లా పాలేరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా ఉన్నతాధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి సందర్శించి అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు.
ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మద్దతు ధర, తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు అమలుపై మంత్రులు స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యాన్ని తూకం వేసేటప్పుడు ఎలాంటి చిన్న పొరపాటు జరిగిన కఠిన చర్యలు తప్పవని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా లారీల సంఖ్యను పెంచి, ఎక్కడా సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.

రాష్ట్రంలో సత్తా చాటిన మోత్కులపల్లె విద్యార్థి..

ఉదయం న్యూస్ శిరివెళ్ల

స్టేట్ 2 వ ర్యాంకర్ ను అభినందించిన స్టేట్ డైరెక్టర్.మాజీ సర్పంచ్ వెంకట వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం .సిరివెళ్ల:: మారుమూల గ్రామీణ విద్యార్థి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వైదు తన సత్తాను చాటుకున్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి స్టేట్ రెండవ ర్యాంకర్ గా తన ప్రతిభను చాటుకున్నారు.శిరివెళ్ల మండలం మోత్కులపల్లి గ్రామపంచాయతీలోని బి. విజయ శేఖర్ కుమారుడు బి. విష్ణువర్ధన్ చైతన్య పాఠశాల లో 10వ తరగతి పూర్తి చేసుకుని పబ్లిక్ పరీక్షలు రాసి 598 మార్కులతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకోవడంతో మాజీ సర్పంచ్ భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి అభినందన సభ ఏర్పాటు చేశారు. మారుమూల గ్రామీణ విద్యార్థి రాష్ట్రస్థాయిలోర్యాంకు సాధించడం పట్ల పలువురు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మోతుకులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పి శివరామిరెడ్డి తదితర ప్రముఖులు విద్యార్థి విష్ణువర్ధన్ ను ఘనంగా అభినందించారు. పట్టు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందించి ఉన్నత విద్యను ఉత్తమ మార్కులతో జైత్రయాత్ర కొనసాగిస్తూ ఉత్తమ కొలువు సాధించేవరకు ఈ పట్టుదలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు. మాజీసర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీలోని విద్యార్థి స్టేట్ ర్యాంక్ సాధించడం తమకు గర్వకారణమని తోటి విద్యార్థులు విష్ణువర్ధన్ సాధించిన మార్కులను స్ఫూర్తిగా తీసుకొని, ఉత్తమ విద్య క్రమశిక్షణ గల విలువలతో అధిక మార్పులు సాధించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థిని ,విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.జిల్లా విద్యాభివృద్ధిపై ఉన్నతాధికారులు సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త

ఉదయం న్యూస్ పోరుమామిళ్ల (కాశి నాయన)

బద్వేల్ నియోజకవర్గము - శ్రీ అవధూత కాశినాయన మండలము - వడ్డమాను గ్రామ వాస్తవ్యులు శ్రీ ఇప్పరాపురం సుబ్బరాయుడు, శ్రీమతి సుబ్బమ్మ గార్ల కనిష్ట పత్రిక చి.ల.సౌ సుప్రజ - చి. సుబ్రహ్మణ్యం గార్ల వివాహ కార్యక్రమములో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బద్వేల్ నియోజకవర్గYSRCP అదనపు సమన్వయకర్త శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు. ఈ కార్యక్రమములో YSRCP ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

వివాహ మహోత్సవానికి హాజరైన మాజీ ప్రభుత్వ సలహాదారు

ఉదయం న్యూస్ పోరుమామిళ్ల

పోరుమామిళ్ల మండలం రామిరెడ్డి కుంట గ్రామానికి చెందిన కల్లూరి శ్రీనివాసులు రెడ్డి ఉ రాజేశ్వరి గార్ల కుమారుడు. సీతారాం రెడ్డి ఉ రితిక రవళి గార్ల వివాహము. పోరుమామిళ్ల చిత్తా గార్డెన్స్ కళ్యాణమండపం నందు ఈరోజు వివాహం జరిగింది వివాహానికి మాజీ ప్రభుత్వ సలహాదారు పోసిరెడ్డి నాగార్జున్ రెడ్డి మండల వైసీపీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

పత్తికొండ ఆర్డిఓగా బాధ్యతలు చేపట్టిన ఓబులేసును ఘనంగా సన్మానించిన తుగ్గలి రెవెన్యూ అధికారులు

తుగ్గలి:ఉదయం న్యూస్:

నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ నూతన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో)గా గురువారం రోజున బాధ్యతలు స్వీకరించిన ఓబులేసును తుగ్గలి మండల తహసిల్దార్ రవి ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బంది మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో ఓబులేసుకు శాలువా కప్పి,పూలమాల వేసి అభినందనలు తెలియజేశారు.తుగ్గలి మండల ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందిస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని ఆకాంక్షిస్తూ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రెవెన్యూ శాఖలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సాధించాలని వారు ఆర్డిఓను కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్,ఆర్.ఐ వెంకట్రాముడు,వీఆర్వోలు కాశీ రంగస్వామి, నాగేంద్ర,సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణ

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం నాగలకుంట్ల గ్రామంలోని ప్రభుత్వ భూమిని పాలకొలను జయరాం రెడ్డి ఆక్రమణ చేశారని గ్రామవాసి బొజ్జ తిరుమలయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 464లో రహదారి ప్రక్కనే ఉన్న విలువైన 10 సెంట్ల భూమిని ఆక్రమించారన్నారు. 10 సెంట్ల స్థలానికి చుట్టూ కంచ ఏర్పాటు చేసుకుంటున్నారు అన్నారు. గ్రామంలో అందరికీ ఉపయోగపడే ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసుకుంటున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆక్రమించిన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు.

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...

కొలిమిగుండ్ల మే 14 ఉదయం న్యూస్

కోయిలకుంట్ల మండలంలోని లింగాల, గ్రామంలో గుర ువారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సోమేశ్వర స్వామి, సీతారాముల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతన్న సంక్షేమమే ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వ లక్ష్యం- బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల

2026-27 సంవత్సరానికి సంబంధించిన 14 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను (మీ్రా) పెంచుతూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రైతుల ఆదాయాన్ని పెంచుతూ, వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేస్తూ, "ఆత్మనిర్భర్ కృషి" దిశగా భారత్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్తున్న చారిత్రాత్మక నిర్ణయం ఇది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తున్నారు .ఖరీఫ్‌లో 14 పంటలకు మద్దతు దర పెంచి కేంద్రం రైతులకు తోడ్పాటు ఇచ్చింది . సాధారణ వరి మీ్రా: క్వింటాకు ?72 పెంపుతో ?2,441 వరి: ?2,461,సన్ ఫ్లవర్ ?622 పత్తి ?557 ,నువ్వులు: ?500

ఇసుక టిప్పర్ల నుంచి గ్రామాల్లో అనేక ఇబ్బందులు

వారిపై చర్యలు తీసుకోవాలని సిఐ కు వినతి పత్రం

కౌతాళం ఉదయం న్యూస్ :

ఇసుక టిప్పర్లతో గ్రామాల్లో టౌన్ లలో అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కె మల్లయ్య, మండల కన్వీనర్ బి ఈరన్న స్థానిక పోలీస్ స్టేషన్ లో సి ఐ యుగంధర్ కు వినతి పత్రాన్ని అందించారు. మాట్లాడుతూ తుంగభద్ర నది నుంచి ప్రతి రోజు పెద్ద పెద్ద టిప్పర్ల ద్వారా ఇసుక తోలడం ద్వారా రోడ్లు , ప్రజల ఆరోగ్యం చెడిపోతుందని వారు అన్నారు .రోజుకు తుంగభద్ర నది నుంచి కౌతాళం మీదగా 15, 20 పెద్ద టిప్పర్లు తిరగడం వల్ల స్పీడ్ బ్రేకర్లు దగ్గర పాత ఇల్లు అదురుతుందని, టిప్పర్లకు ఇసుక నిండుగా పైవరకు వేసుకొని రావడం వల్ల స్పీడ్ గా వస్తూ ఇసుక రాలి ప్రజల కండ్లు లోకి పోతుంది. రోడ్డు పక్కన వ్యాపారస్తులకు ఆ టిప్పర్ల వల్ల దుమ్ము ,ధూళి చేరి తినుబండారాలలో చేరుతాయి. ప్రజలకు ఆయాసం లేని వారికి సహితం టిప్పర్ల వల్ల రోగాలు వస్తాయని, టిప్పర్ల వల్ల బాగున్న రోడ్లు సైతం పాడైపోయి ,ప్రజలు తిరగడానికి పనికి రాకుండా పోతాయని వాపోయారు.అందుకు సి ఐ స్పందిస్తూ టౌన్ లో స్పీడు గా తిరగకుండా కంట్రోల్ చేస్తామని, టిప్పర్ పై ఇసుకకు కవర్ కప్పే విధంగా చెప్తామని

ఎన్‌టిఎ వైఫల్యంతో విద్యార్థులకు శాపం!

కొందరు మాఫియాతో చేతులు కలపడం వల్లనే పేపర లీకేజీలు జరుగుతున్నాయి. వారిని గుర్తించాలి. కఠినంగా శిక్షించాలి. నీట్ పేపర్ దోషులకు కఠిన శిక్షలు పడితే తప్ప ఇలాంటి తప్పిదాలు పునరావృతం అవుతూనే ఉంటాయి. ఒకప్పుడు టెన్త్ లేదా ఇంటర్ పరీక్ష పేపర్లు లీక్ అయ-ఎతే సంబంధిత మంత్రి రాజీనామా చేసేవారు. అంతగా నైతిక బాధ్యత వహించేవారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడం లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలో పడేసింది. దేశంలో వైద్య విద్య పట్టణ ప్రాంతాల్లోని ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికే అందుబాటులో ఉంది. సామాన్యులు వైద్య విద్య చదివించడం దాదాపు అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది.

గతంలో ప్రతి రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకోవడంతో ఇలాంటి బాధలు ఉండేవి కావు. నీట్‌ను తమిళనాడు అస్సలు ఒప్పుకోలేదు. కానీ 2017లో మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ విధానాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎను తీసుకొచ్చి, రాష్ట్రాల పరిధిలో ఉన్న వైద్య విద్య ప్రవేశార్హత నీట్ లో భాగం చేశారు. అన్ని పరీక్షలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలన్న మోడీ ప్రభుత్వ విధానంతో లీక్ లు, అవకతవకలు షరా మామూలుగా మారిపోయాయి. నీట్ విధానం అన్యాయమని, ఈ విధానాన్ని రద్దు చేసి, వికేంద్రీకరించాలని దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. దాదాపు 400 మందితో ఏర్పడిన ఎన్‌టిఎ నీట్ సహా 46 పరీక్షలను సమన్వయం చేయాల్సి ఉండటం, అందులోనూ అనర్హులు, అక్రమార్కులు భాగస్వాములు కావడం వల్ల ఇవాళ నీట్ పరీక్ష రద్దుకు కారణమయ్యింది. గతంలో నాలుగు సార్లు నీట్, ఒకసారి యుజిసి నెట్ లీక్ కావడమే ఇందుకు నిదర్శనం. 2024లో నీట్ యుజి పరీక్ష అవకతవకలపై బీహార్‌లో అరెస్టులు, సకాలంలో పేపర్ ఇవ్వక పోవడం వల్ల గ్రేస్ మార్క్ లు ఇవ్వాల్సి రావడం సహా ఎన్నో అంశాలు కలకలం రేపాయి. చర్చనీయాంశం అయ్యాయి. పూర్తి భద్రతా ప్రోటోకాల్ పాటించామని, జిపిఎస్ ట్రాక్ చేసిన వాహనాలు, ఎ.ఐ నియంత్రిత సిసి టివి, బయోమెట్రిక్, 5 జి జామర్లు వంటి చర్యలు తీసుకున్నామని ఎన్‌టిఎ చెబుతున్నా అక్రమాలు జరుగుతున్నాయంటే పేపర్ లీక్ మాఫియాను అరికట్టడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల కలలను భగ్నం చేసే పేపర్ లీక్ లను అడ్డుకోకపోగా, కనీసం నోరుమెదపని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండటం సిగ్గుచేటు. పరీక్షా పే చర్చ అంటూ విద్యార్థులతో చర్చించే ప్రధానికి ఏటా జరుగుతున్న పేపర్ లీక్ లపై కనీసంగా మాట్లాడడం లేదు. అవిశ్రాంతంగా శ్రమించి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు మరోసారి మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం, అనిశ్చితితో శిక్ష అనుభవిస్తున్నారు.

వ్యవస్థ ఇన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంటే మోడీ ఇప్పుడు ఎందుకు మాట్లాడరన్నదే ప్రశ్న. నిజానికి నీట్ పరీక్షను తప్పించి ఆయా రాష్ట్రాలకు మునుపటి మాదిరి ఎంసెట్ నిర్వహించుకునే వెసలుబాటు కల్పిచడం మేలు. లేదా నీట్ వైఫల్యాలపై చర్యలు తీసు కోవాలి. సిబిఐ విచారణకు ఆదేశించినా అది ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కూడా అనుమానమే. పేపర్ లీక్ పై కేంద్రప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులకు కఠి న శిక్షలు పడేలా చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ (యూజీ)-2026 పరీక్షను ఎన్‌టీఏ ర ద్దు చేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించటం అనేక మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది కలిగించే నిర్ణయమేనని చెప్పకతప్పదు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. సాధారణంగా ఈ అక్రమాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంటాయి. అయితే, ఈసారి ఏజెంట్లు ఒకర్ని మించి మరొకరు సొమ్ము చేసుకునే ఉద్దేశంతో విచ్చలవిడిగా పేపర్‌ను అమ్మటంతో ఈ వ్యవహారం బయటపడింది. ఇలా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం కేవలం కేంద్ర వైఫల్యం గానే చూడాలి. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారడం గర్హనీయం.

ఈ నెల 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దు చేసి, సిబిఐ విచారణకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆదేశించింది. పేపర్ లీక్, పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షలకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సీకర్‌లో వాట్సాప్ లో అందుబాటు లోకి వచ్చిన 'అంచనా పేపర్' లో కెమిస్ట్రీ, బయాలజీ విభాగాల్లో 120 నుంచి 140 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చాయంటే పరీక్ష నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుంది. ఈ పేపర్‌లోని ప్రశ్నలు ప్రిపేరైన విద్యార్థులు 720 మార్కుల్లో 600 వరకు స్కోర్ చేసి ఉండవచ్చన్నది నిపుణుల మాట. ఈ నెల 1 నుండి అంచనా పేపర్ అభ్యర్థులకు చేరిందని, రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకూ విక్రయించారని అధికారులు గుర్తించి, పలువురు నిందితులను అరెస్టు చేశారు. ఏదేమైనా ఇలాంటి విషయాల్లో కేంద్రం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.

చమురు సంక్షోభంతో పొదుపు మంత్రం

- కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించిన ప్రధాని
- అదేబాటలో హోంమంత్రి అమిత్ షా
- పలు రాష్ట్రాల సిఎంలు కూడా పొదుపుబాట

న్యూఢిల్లీ, మే 13 : పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా గత కొంతకాలంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చమురు దిగుమతులపై ఆధారపడ్డ అనేక దేశాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయులు కూడా వృథా ఖర్చులు తగ్గించుకుని పొదుపు చర్యలను చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రధాని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రధాని తన కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను సగానికి తగ్గించాలని ఆదేశించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అంతేకాకుండా, విద్యుత్ కార్ల వినియోగాన్ని పెంచాలని కూడా ప్రధాని సూచించినట్టు తెలుస్తోంది. మీడియా కథనాల ప్రకారం, కాన్వాయ్‌లోని కార్ల సంఖ్యను 50 శాతం మేర తగ్గించాలని ప్రధాని భద్రత దళం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్‌కు (ఎస్‌పీజీ) ఆదేశాలు అందాయి. భద్రతా ప్రొటోకాల్ పాటిస్తూనే పొదుపు చర్యలు చేపట్టాలని ఎస్‌పీజీకి సూచనలు వెళ్లినట్టు సమాచారం. ఈ దిశగా ఎస్‌పీజీ కార్యాచరణ మొదలెట్టినట్టు కూడా తెలుస్తోంది. తన కాన్వాయ్‌లో విద్యుత్ కార్ల సంఖ్యను పెంచేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించినట్టు తెలుస్తోంది. ఇందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న కార్లనే వినియోగించాలని, కొత్తవి కొనవద్దని కూడా ప్రధాని స్పష్టం చేసినట్టు సమాచారం. ఇకపోతే హోంమంత్రి అమిత్ షా కూడా తన కాన్వాయ్‌లో వాహనాలను తగ్గించుకున్నట్లు వెల్లడించారు. ఇప్పుడున్న కాన్వాయ్‌లో దాదాపు సగం వరకు తగ్గించారని సమాచారం. ఇతర ప్రభుత్వ శాఖలు కూడా ఈ తరహా పొదుపు చర్యలకు సమాయత్తం అవుతున్నట్టు తెలుస్తోంది. ఇంధన పొదుపు కోసం ఏయే చర్యలు తీసుకోవాలనే దానిపై పలు శాఖలు సమీక్షలు జరుపుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్, రాజస్థాన్ సీఎంల కాన్వాయ్ కుదింపునకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.

పొదుపు సూత్రాలు తెలంగాణకు నిధులు మాత్రం ఆంధ్రాకా..?

- ప్రధాని తీరుపై మండిపడ్డ కవిత
- భగీరథ్ పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, మే 13: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆర్ఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వాలన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్ట్‌ను 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. ప్రధాని పర్యటనపై బీఆర్ఎస్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. ÷ఎలగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశం మొత్తం తిరుగుతామని చెప్పారు. పోలవరం, బనకచర్లపై రిట్ పిటిషన్ వేయనున్నట్లు కవిత తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. నీట్ లాంటి జాతీయ పరీక్ష పేపర్ల లీక్ ఘటన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. టీఆర్ఎస్ జెండా పండుగలో తాను పాల్గొంటానని తెలిపారు. తెలంగాణ రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి తెలంగాణ రక్షణ సేన పుట్టిందని కవిత పేర్కొన్నారు.

క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

వెల్‌డన్ రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, మే 13: తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అత్యధిక కేసులు కలిగిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు. తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. 'దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేనంతగా సీఎం/హోంమంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆయన నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో కూడా టాప్‌లో ఉంది.' అని ట్విట్టర్ (ఎక్స్)లో కేటీఆర్ పేర్కొన్నారు. వెల్‌డన్ రాహుల్ గాంధీ.. నిజంగానే తెలంగాణ రైజింగ్ అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని వ్యంగ్యంగా అభినందించారు.

కళ్లాల సౌకర్యం లేక రైతులకు నష్టం

- అకాల వర్షంతో తడిసి ముద్దవుతున్న ధాన్యం
- తక్కువ ధరలకు దళారులకు అమ్ముకునే దుస్థితి

కాకినాడ, మే 13 : ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు కళ్లాల సౌకర్యం లేకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధాన రహదారుల వెంబడి కొంతమంది రైతులు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. 17 శాతం తేమ ఉండాలనే రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. సుమారు నాలుగు రోజుల పాటు ఎండలో ధాన్యాన్ని ఆరబోయాల్సి వస్తోంది. ఇటీవల రెండుసార్లు కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిపోయింది. దీంతో, పచ్చి ధాన్యాన్ని దళారులకే తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. 75 కిలోల సాధారణ రకానికి రూ.1,725, 'ఎ' గ్రేడ్ రకానికి రూ.1,740 మద్దతు ధర ఇవ్వాలి. దళారులు కొన్ని ప్రాంతాల్లో 1250 నుంచి రూ.1300, మరికొన్ని ప్రాంతాల్లో రూ.1,400 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో, బస్తాపై రైతులు రూ.300 నుంచి రూ.400 వరకూ నష్టపోయారు. దళారికి 75 కిలోల బస్తా రూ.1,400కు అమ్ముకోవాల్సి వచ్చిందని వాపోయారు. 70 శాతం మంది ఈ విధంగానే ధాన్యాన్ని అమ్ముకున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో కొనుగోలు పక్రియ ప్రారంభించలేదు. తేమ శాతం నిబంధన వంటి కారణాల వల్ల వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. 75 కిలోల బస్తాను రూ.1,400 కే ఇచ్చేయాల్సి వచ్చిందని వాపోయారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. దీంతో, మద్దతు ధర లభించక అన్నదాతలు నష్టపోతున్నారు. కాకినాడ జిల్లాలో ఇప్పటికే 90 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చింది. ఇందులో ప్రభుత్వం కొన్నది 1.30 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ఈ ఏడాది రబీలో ఎకరాకు సుమారు 45 బస్తాల దిగుబడి వచ్చింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తున్న ధాన్యాన్ని నిబంధనల పేరుతో తిరస్కరిస్తుండడం, మేఘాలు, వర్షాలు భయపెడుతుండడంతో రైతులు గత్యంతరంలేని పరిస్థితుల్లో దళారులను తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ఈ ఏడాది రబీ సీజన్లో కాకినాడ జిల్లాలో 1.87 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. 6.76 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకూ 1.65 లక్షల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. సుమారు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యింది. ఇందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నుల (21.67 శాతం) ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దళారులు కొనుగోలు చేశారు. మిగిలిన ధాన్యం కళ్లాల్లోనే ఉంది. వాతావరణ పరిస్థితులు భయపెడుతున్న నేపథ్యంలో వరి కోత, నూర్పిడి పనులను 95 శాతం మేర యంత్రాల ద్వారానే పూర్తి చేస్తున్నారు.

బండి భగీరథ్ అప్‌స్కాండింగ్

నగరంలో పలుచోట్ల పోస్టర్ల కలకలం

హైదరాబాద్, మే 13 : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో బండి భగీరథ్ అబ్‌స్కాండింగ్ అంటూ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లలో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు. ఆచూకీ తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి' అని రాసి ఉంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని.. అతడు పరారీలో ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. తనపై లైంగిక దాడి చేశాడంటూ భగీరథ్‌పై బాలిక ఫిర్యాదు చేసింది. ఈ కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందిస్తూ.. తక్షణమే చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. దీంతో ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. కేసును దర్యాప్తు చేస్తున్న సిట్.. భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. ఈరోజు(బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు తనకు ముందుస్తు బెయిల్ ఇవ్వాలంటూ భగీరథ్.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

బైకును ఢీకొన్న కారు..

ఇద్దరు మృతి

హైదరాబాద్, మే13 : హైదరాబాద్ నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. బుధవారం మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఓ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతులు మౌలాలికి చెందిన గణెశిశ్, గంగాధర్‌గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ ప్రతిరోజు కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నాచారం పోలీస్ స్టేషన్ వద్ద మృతుల బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

రాధన్ పండిట్ వెట్రివేల్ విషయంలో యూటర్న్

విమర్శలు రావడంతో నియామకాన్ని రద్దు చేస్తే ఉత్తర్వులు

చెన్నై, మే 13 : జ్యోతిష్యుడు రాధన్ పండిట్ వెట్రివేల్ విషయంలో తమిళనాడు సీఎం విజయ్ వెనక్కు తగ్గారు. ఆయనను తన ఓఎస్‌డీగా నియమిస్తూ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేశారు. ఒక జ్యోతిష్యుడిని ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా నియమించడం ఏమిటని ప్రతిపక్షాలు, మిత్రపక్షాల నుంచి విమర్శలు వచ్చిన నేపథ్యంలో సీఎం విజయ్ వెనక్కు తగ్గారు. వెట్రివేల్‌కు గతంలో ఇచ్చిన నియామక ఉత్తర్వులను రద్దు చేసినట్టు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు. తాజాగా అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో సీఎం విజయ్ నెగ్గిన విషయం తెలిసిందే. అయితే, విశ్వాస పరీక్షకు ముందు వీసీకే ఎమ్మెల్యే వాణి అర్సు ఓఎస్‌డీ అంశాన్ని లేవనెత్తారు. శాస్త్రీయత, తార్కిక ఆలోచనా ధోరణితో ముందుకు సాగాలని అన్నారు. మూఢనమ్మకాలను పక్కనపెట్టాలని చెప్పారు. 'మన ప్రభుత్వం జ్యోతిష్యానికి కాక శాస్త్రీయ దృక్పథానికి ప్రాధాన్యం ఇవ్వాలి' అని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రాధన్ నియామక ఉత్తర్వులను ఉపసంహరించుకున్నామని ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్ దగ్గర విజయ్ జ్యోతిష సలహాలు తీసుకుంటుంటారు. ఎన్నికలకు ముందే ఆయన టీవీకే విజయాన్ని ఊహించారు. జయలలిత సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులకు కూడా ఆయన సలహాలు ఇచ్చేవారు. మంగళవారం ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా వెట్రివేల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అయితే దీనిపై అన్ని పార్టీల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ విమర్శలపై విజయ్ స్పందిస్తూ.. ఆ నియామకాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఓఎస్డీ బాధ్యతల నుంచి వెట్రివేల్‌ను తప్పిస్తూ విజయ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బలపరీక్ష అనంతరం ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

యాపిల్‌కు పోటీగా గూగుల్‌బుక్

టెక్ దిగ్గజం గూగుల్ 'గూగుల్ బుక్'ను ఆవిష్కరించింది. జెమినై ఏఐ ఆధారంగా రూపొందించిన సరికొత్త ఏఐ కేటగిరీ ల్యాప్‌టాప్‌ను తీసుకువచ్చింది. ఆండ్రాయిడ్ క్రోమ్‌ఓఎస్ ఆధారంగా ఇది పనిచేయనుంది. తాజాగా ఆండ్రాయిడ్ షోలో గూగుల్ దీనిని పరిచయం చేసింది. గూగుల్‌బుక్ యూజర్లకు ఆటోమేటిక్‌గా ఆండ్రాయిడ్ యాప్స్ అందుబాటులో ఉంటాయి. వాటితోపాటు జెమినై ఏఐ ఫీచర్లను పొందొచ్చు. వీటికి క్రోమ్ ఓఎస్ ఎక్స్‌పీరియన్స్ అదనం. వాస్తవంగా ఏ ఆపరేటింగ్ సిస్టమ్‌ను వాడారో గూగుల్ (+శీశీస్త్రీవ) అధికారికంగా వెల్లడించలేదు. అయితే ఏఐ ఇంటెలిజెన్స్ కోసం అధునాతన ఓఎస్‌ను రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఇది యాపిల్ మ్యాక్‌బుక్ నియోకు పోటీ ఇవ్వనుందని తెలుస్తోంది. 2011 మే 11న గూగుల్ తొలిసారి క్రోమ్‌బుక్స్‌ను ఆవిష్కరించింది. సరిగ్గా 15 ఏళ్ల తర్వాత ఈ గూగుల్‌బుక్‌ను తీసుకువచ్చింది. ఈ గూగుల్‌బుక్‌లో మ్యాజిక్ పాయింటర్, క్రియేట్ యువర్ విడ్జెట్ వంటి ఫీచర్లు ఉన్నాయి. మ్యాజిక్ పాయింటర్ ఏఐ ఆధారిత కర్సర్. దానిని గూగుల్ డీప్‌మైండ్ అభివృద్ధి చేసింది. వినియోగదారులు స్క్రీన్‌పై తమ కర్సర్‌ను ఎక్కడుంచారో దానినిబట్టి వెంటనే తగిన సూచనలు పొందే వీలుంది. ఇక, చిన్న ప్రాంప్ట్ ఇవ్వడం

ద్వారా సొంతంగా విడ్జెట్‌ను రూపొందించుకోవచ్చు. గూగుల్ బుక్‌మార్క్స్ ఫైల్ బ్రౌజర్ ద్వారా ఫోన్‌లోని ఫైళ్లను యాక్సెస్ చేసుకోవచ్చు. ల్యాప్‌టాప్స్, ఫోన్ల మధ్య కనెక్టివిటీని గూగుల్‌బుక్స్ మరింత పెంచనున్నాయి.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

- పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం
- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, మే 13: పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచ క తప్పదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చన్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేష నల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎఓఈ) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదా రుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చా రు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంత కాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

పంజాబ్ కింగ్స్‌పై రూమర్లు..

ప్రీతి జింటా వార్నింగ్

ఈ ఐపీఎల్ సీజన్‌లో తొలుత అదిరే ఆటతో వరుస విజయాలతో దూసుకెళ్లిన పంజాబ్ కింగ్స్.. సెకండాఫ్‌లో చతికిలపడింది. వరుసగా నాలుగో ఓటమితో ప్లేఆఫ్ ఆశలను సంక్లిష్టం చేసుకుంది. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా పంజాబ్ జట్టుపై నెట్టింట విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జట్టు ఆటగాళ్లలో క్రమశిక్షణ, సమన్వయం లోపించాయని, దీనివల్లే వరుస ఓటములు చవిచూడాల్సి వస్తోందని ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ వార్తలపై పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి అసత్య ప్రచారం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. "విమర్శలు, అసత్య ప్రచారం మధ్య చాలా తేడా ఉంటుంది. గేమ్ గురించి ఆరోగ్యకరమైన చర్చను మేం స్వాగతిస్తాం. కానీ, ఉద్దేశపూర్వకంగా అసత్య కథనాలను వ్యాప్తి చేస్తూ.. మా ఆటగాళ్లు, జట్టు పరువుకు భంగం కలిగిస్తే మాత్రం సహించేది లేదు. నిరాధార సమాచారం విషయంలో మీడియా అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నా" అని ప్రీతి జింటా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అటు పంజాబ్ కింగ్స్ జట్టు కూడా దీనిపై సోషల్ మీడియాలో స్పందించింది. "క్రీడల్లో విమర్శలు, సరదా సంభాషణలు, అభిప్రాయాలు సాధారణమే. కానీ, చౌకబారు ఆదరణ కోసం అసత్య కథనాలను సృష్టించడం ఆటలో భాగం కాదు. పాపులారిటీ కోసం తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే ముందు వాస్తవాలను నిర్ధరించుకోవాలని కోరుతున్నాం" అని ఫ్రాంఛైజీ రాసుకొచ్చింది. ఇటీవల పంజాబ్ ఆటగాడు చాహల్ విమానంలో ఈ-సిగరెట్ పీల్చినట్లుగా ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దిల్లీతో జరిగిన మ్యాచ్‌లో చాహల్‌కు బౌలింగ్ ఇవ్వకపోవడంతో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై విమర్శలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ఈ జట్టు ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ ఫిట్‌నెస్ కోల్పోవడమూ చర్చకు దారితీసింది.

కోహ్లి మెరుపు శతకం

అగ్రస్థానానికి ఆర్సీబీ.. కోల్‌కతా పరాజయం

రాయ్‌పుర్ : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో కోల్‌కతాపై ఘనవిజయం సాధించింది. రఘువంశీ (71; 46 బంతుల్లో 7x4, 3x6), రింకు సింగ్ (49 నాటౌట్; 29 బంతుల్లో 3x4, 2x6) రాణించడంతో మొదట కోల్‌కతా 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. అనంతరం బంతితో కేకేఆర్ తేలిపోయింది. విరాట్ కోహ్లి (105 నాటౌట్; 60 బంతుల్లో 11x4, 3x6) సూపర్ సెంచరీ సాధించడంతో లక్ష్యాన్ని బెంగళూరు 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దేవ్‌దత్ పడిక్కల్ (39; 27 బంతుల్లో 7x4) కూడా రాణించాడు. ఛేదనలో ఓపెనర్ బెతెల్ (15) త్వరగానే ఔటైనప్పటికీ విరాట్ కోహ్లి జోరుతో బెంగళూరు అలవోకగా విజయాన్నందుకుంది. గత రెండు మ్యాచ్‌ల్లో డకౌటైన కోహ్లి ఈసారి అదరగొట్టాడు. వీలైనప్పుడల్లా బంతిని బౌండరీ దాటిస్తూ జట్టును లక్ష్యం దిశగా నడిపించాడు. వైభవ్ అరోరా ఓవర్లో నాలుగు ఫోర్లు కొట్టిన అతడు.. కార్తీక్ త్యాగి బౌలింగ్‌లో ఓ బంతిని సిక్స్‌గా మలిచాడు. పడిక్కల్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. త్యాగి, నరైన్ ఓవర్లలో రెండేసి ఫోర్లు దంచేశాడు. పదో ఓవర్లో ఆర్సీబీ స్కోరు 100 దాటింది. కోహ్లి 32 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. పది ఓవర్ల తర్వాత కూడా కోహ్లి ఎలాంటి శ్రమ లేకుండా పరుగులు రాబట్టాడు. అయితే పడిక్కల్‌ను త్యాగి ఔట్ చేయడంతో 92 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అతడి స్థానంలో వచ్చిన పాటీదార్ (11) సాధికారికంగా ఆడలేకపోయినా, కోహ్లి బౌండరీల వేట కొనసాగించడంతో ఆర్సీబీ లక్ష్యం దిశగా

సాగింది. పాటీదార్‌ను నరైన్ ఎక్కువ సేపు నిలవనివ్వలేదు. ఆఖరి నాలుగు ఓవర్లలో బెంగళూరుకు 36 పరుగులు అవసరమయ్యాయి. జోరుమీదున్న కోహ్లి ప్రత్యర్థికి తమపై ఒత్తిడి తెచ్చే అవకాశమివ్వలేదు. ధనాధన్ బ్యాటింగ్‌ను కొనసాగించిన అతడు.. అనుకుల్ రాయ్ ఓవర్లో ఫోర్, సిక్స్‌తో సమీకరణాన్ని తేలికగా మార్చేశాడు. డేవిడ్ (2) కూడా ఔటైనా.. ఎలాంటి నాటకీయతకు అవకాశమివ్వకుండా జితేశ్ (8 నాటౌట్)తో కలిసి కోహ్లి పని పూర్తి చేశాడు. ఈ క్రమంలో అతను 58 బంతుల్లో ఐపీఎల్‌లో 9వ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు.

స్వల్ప లాభాల్లో సూచీలు..

రూపాయి మరింత పతనం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు.. ఆరంభ నష్టాల నుంచి గట్టెక్కాయి. మెటల్, ఆయిల్, గ్యాస్ స్టాక్స్ దన్నుగా నిలిచాయి. నిఫ్టీ 23,400 ఎగువన ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరింత క్షీణించింది. ఓ దశలో రూ.95.80 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకింది. సెన్సెక్స్ ఉదయం 74,439.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,559.24) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 74,134.48- 75,191.57 మధ్య దాదాపు వెయ్యి పాయింట్ల మేర కదలాడిన సూచీ.. చివరకు 49.74 పాయింట్ల లాభంతో 74,608.98 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 33.05 పాయింట్ల లాభంతో 23,412.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, సన్‌ఫార్మా, టెక్‌మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 4701 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

సన్‌రైజర్స్ కంగారొద్దు : కైఫ్

ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. తాజాగా సన్‌రైజర్స్‌ను చిత్తు చేసిన గుజరాత్ అనూహ్యంగా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఆ జట్టు వరుసగా ఐదు మ్యాచుల్లో గెలవడం గమనార్హం. ఇక ఆర్సీబీ, సన్‌రైజర్స్, హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ తర్వాత స్థానాల్లో నిలిచాయి. సీఎస్‌కే, రాజస్థాన్ కూడా తమ అవకాశాలు కోసం పోటీ పడుతున్నాయి. టాప్-4లో నిలవాలనుకొనే జట్లను మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ హెచ్చరించాడు. అలాగే తొలిసారి అహ్మదాబాద్‌లో ఆడి ఘోర ఓటమిని చవిచూసిన సన్‌రైజర్స్ ఎలాంటి కంగారు పడక్కర్లేదని వ్యాఖ్యానించాడు. "సీఎస్‌కేతో చెపాక్ వేదికగా సన్‌రైజర్స్ తలపడనుంది. సొంత మైదానం కావడంతో చెన్నై సూపర్ కింగ్స్‌కు అడ్వాంటేజ్ ఉంటుంది. తప్పకుండా ఎస్ఆర్‌హెచ్‌కు కఠిన సవాల్ ఎదురవుతుంది. అయితే, పరిస్థితులను త్వరగా అలవర్చుకుని ఆడితే పెద్ద కష్టమేం కాదు. గుజరాత్‌తో మ్యాచ్‌లో అదే పొరపాటును సన్‌రైజర్స్ చేసింది. తప్పకుండా దీనిపై వారి డ్రెస్సింగ్ రూమ్‌లో చర్చించుకోవాలి. అలాగని ఈ ఓటమితో కంగారు పడాల్సిన అవసరం లేదు. ఇక చివరి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్‌తో హైదరాబాద్‌లో తలపడనుంది. ఈ రెండు మ్యాచులు సన్‌రైజర్స్‌కు అత్యంత క్లిష్టమైనవే. అయితే, టాప్-4 కోసం పోటీపడుతున్న జట్లేవీ సురక్షితంగా ఉన్నాయని అనుకోవద్దు" అని కైఫ్ వెల్లడించాడు.

ట్రాఫిక్‌లో 100కి.మీ వేగంతో వెళ్లినట్టు: అశ్విన్

అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై గుజరాత్ టైటాన్స్ భారీ విజయం సాధించింది. 169 పరుగుల లక్ష్య ఛేదనలో 86 రన్స్‌కే కుప్పకూలింది. ఈ క్రమంలో అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "హైవేపైనా.. ట్రాఫిక్‌లోనూ ఒకే స్పీడ్‌తో వెళ్లగలమా? కానీ, అభిషేక్ శర్మ ఆ తప్పే చేశాడు. హైవేలపైనా 100 కి.మీ కంటే ఎక్కువ స్పీడ్‌తో వెళ్లే అవకాశం ఉంటుంది. కానీ, ట్రాఫిక్‌లోనూ వెళ్తే ఎవరో

ఒకరు గాయపడతారు. క్రికెట్ కూడా అంతే. పరిస్థితికి తగ్గట్టుగా స్పందించాలి. అభిషేక్ ఔటైన బంతికి సింగిల్ తీసి.. నాన్‌స్ట్రైకింగ్‌కు వెళ్లుంటే బాగుండేది. మంచి భాగస్వామ్యాన్ని నిర్మిస్తే సన్‌రైజర్స్ విజయం సాధించే అవకాశాలు ఎక్కువ. విరాట్, రోహిత్ శర్మ ఎందుకు లెజెండ్స్ అయ్యారో కుర్రాళ్లు తెలుసుకోవాలి. వారు పరిస్థితులను అర్థం చేసుకుని ఆడతారు. ఏ రోడ్డుపైన అయినా ఒకే వేగంతో వెళ్లు. సన్‌రైజర్స్‌లో టాప్ -3 బ్యాటర్లలో ఒక్కరు కూడా బాధ్యత తీసుకోలేదు" అని అశ్విన్ విశ్లేషించాడు.

బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ

15 శాతానికి పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ, మే 13: బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్‌టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

విడాకులకపై నటి మౌనీ రాయ్ చిరాకు

అవాస్తవ ప్రచారాలు ఆపాలని పోస్ట్

తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్టుగా వచ్చిన రూమర్లపై నటి మౌనీరాయ్ స్పందించారు. అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. మౌనీరాయ్, సూరజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడిపోతున్నారన్న ప్రచారం జరగ్గా నటి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీరాయ్ కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు, సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అకౌంట్‌ను డిలీట్ చేసినట్టు సమాచారం. 2022 జనవరిలో సూరజ్ నంబియార్-మౌనీరాయ్ వివాహం జరిగింది. 'నాగిని' సీరియల్‌తో ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర సినిమాల్లో నటించారు. 'కేజీయఫ్ చాప్టర్ 1' (కన్నడ), 'వేదా' (హిందీ) తదితర చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అలరించారు.

కన్నడసీమలో తీవ్ర విషాదం

గుండెపోటుతో నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ మృతి



కన్నడ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ (47) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దిలీప్ రాజ్ మృతితో శాండల్‌వుడ్ దిగ్భ్రాంతికి గురైంది. ఈ వార్త తెలుసుకున్న 'కాంతార' నటుడు రిషబ్ శెట్టి సోషల్ మీడియా వేదికగా దిలీప్ రాజ్‌కు నివాళులు అర్పించారు. 'ఒక మంచి నటుడు, దర్శకుడు, నిర్మాత.. అన్నింటికీ మించి ఒక అద్భుతమైన మనిషి. మనం కలిసిన సందర్భాలు తక్కువైనా, మీ వ్యక్తిత్వం నా గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ రిషబ్ శెట్టి ఎమోషనల్ పోస్ట్ చేశారు. దిలీప్ రాజ్ కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా కన్నడ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పునీత్ రాజ్‌కుమార్ నటించిన 'మిలనా' చిత్రంలో ఆయన పోషించిన ప్రతినాయకుడి పాత్ర ఆయన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచింది. 'యు-టర్న్', 'బాయ్‌ఫ్రెండ్' వంటి పలు విజయవంతమైన సినిమాలతో పాటు 'హిట్లర్ కళ్యాణ' వంటి పాపులర్ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. ఆయన మృతి పట్ల కన్నడ సినీ ప్రముఖులు మరియు అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

రెజ్లింగ్ నేపథ్యంలో పెద్ది మూవీ

దంగల్‌తో పోల్చకుండా జాగ్రత్తలు



ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నారు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుంది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, దివ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. త్రు తిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవ-నున్నట్లు సమాచారం.

శ్రీను వైట్లతో

శర్వానంద్ మూవీ

టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర్మాత అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్-అనిల్ సుంకర కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి. జులై 2026 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక హీరోయిన్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది. తొలుత పూజా హెగ్డే, మమితా బైజు పేర్లు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని హీరోయిన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి, శర్వానంద్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే శర్వానంద్-మానస జోడీ వెండితెరపై కొత్త ఫీల్‌ను తీసుకురావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కథా పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే చిత్రబృందంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

బన్నీతో మరోమారు జతకట్టనున్న పూజా

బుట్టబొమ్మ పూజా హెగ్డే కు అదృష్టం పట్టిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పూజా వరుసగా అరడజను సినిమాలు డిజాస్టర్ అందుకున్నాయి. ఈ లెక్కన పూజా హెగ్డే పేరు కూడా ఎక్కడా వినిపించ కూడదు. కానీ, అదేంటో ఈ చిన్నది వరుస ఫ్లాపులను అందుకున్నా అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ప్రస్తుతం పూజా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె నటించిన జననాయగన్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఇది కాకుండా హిందీలో వరుణ్ ధావన్ సరసన తేరా హో జాన్ సినిమాలో పూజా నటిస్తోంది. ఇందులో అమ్మడి అందాల ఆరబోత చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఇప్పుడు పూజా మరో లక్కీ ఛాన్స్ ని పట్టేసిందని సమాచారం. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ నటిస్తోన్న రాకా శరవేగంగా షూటింగ్ జరుపుకొంటుంది. దీని తరువాత బన్నీ, మరో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేయనున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో బన్నీకి జోడిగా పూజా హెగ్డే పేరును అనుకుంటున్నారట. ఇప్పటికే బన్నీతో దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో లాంటి సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట రొమాన్స్ చేయనున్నారు. త్వరలోనే లోకేష్.. పూజాను అధికారికంగా సినిమాలోకి ఆహ్వానించనున్నాడట. అయితే పూజా అదృష్టం బానే ఉన్నా.. మార్కెట్ పరంగా బన్నీకి రిస్క్ అని కొందరు చెప్పకొస్తున్నారు.

జులై నుంచి సెట్ పైకి..

అనిల్ రావిపూడి మల్టీస్టారర్ చిత్రం షూటింగ్ అప్డేట్

వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. దీంతో ఆయన నుంచి వచ్చే సినిమాల కోసం సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఇయర్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఈయన ఇప్పుడు.. మల్టీస్టారర్ చిత్రాన్ని అనౌన్స్‌చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైన్మెంట్‌ను సిద్ధం చేస్తున్నాడు. ఇప్పటికే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. కీర్తీ సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ అప్డేట్ వచ్చింది. వచ్చే ఏడాది సంక్రాంతి టార్గెట్‌గా తెరకెక్కబోతున్న ఈ సినిమా షూటింగ్ జులై నుంచి మొదలు కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. ఇక ఈ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ విషయంలో కూడా వార్తలు రాగా.. జీవీ ప్రకాష్ కుమార్ ఫైనల్ అయ్యారు. నవంబర్, లేదా డిసెంబర్ కల్లా టోటల్ షూట్ కంప్లీట్ చేసి 2027 సంక్రాంతికి విడుదల చేయనున్నారు' అని ఓ పోస్ట్ వైరల్‌గా మారింది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.